క్లుప్తంగా

కొండవెలగాడలో రక్తదాన శిబిరం రేపు

నెల్లిమర్ల రూరల్: మండలంలోని కొండవెలగాడలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు దంతులూరి శంకర సీతారామరాజు 73వ జయంతి సందర్భంగా మంగళవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నామని ఆయన తనయుడు దంతులూరి అజయ్‌బాబు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ,ఆ రోజు ఉదయం 9 గంటల నుంచి గ్రామంలో రక్తదాన శిబిరం ప్రారంభమవుతుందని, యువత స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయాలని కోరారు.

వృద్ధుల సంక్షేమం అందరి బాధ్యత

- డాక్టర్ బొత్స సందీప్


వృద్ధుడికి ప్లేటు, గ్లాసు, పండ్లు అందజేస్తున్న డాక్టర్ బొత్స సందీప్, పూజిత దంపతులు

విజయనగరం అర్బన్: మానవాభివృద్ధికి వృద్ధుల సంక్షేమం కీలకమని.. వారి బాగోగులను ప్రతిఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని ధీరా సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ బొత్స సందీప్, పూజిత దంపతులు అన్నారు. సత్య విద్యాసంస్థల ఎన్‌సీసీ క్యాడెట్ల సేవా కార్యక్రమంలో భాగంగా సంస్థ సౌజన్యంతో స్థానిక ప్రేమసమాజం వృద్ధాశ్రమంలోని వృద్ధులకు ఆదివారం ప్లేట్లు, గ్లాసులు, పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వృద్ధుల ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ సిబ్బంది సుబేదార్ మేజర్ రామ్‌దత్, ఎన్‌సీసీ అధికారులు లెఫ్టినెంట్ ఎస్.ప్రశాంత్, సీఎస్‌ఓ కె.సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి

- వైఎస్సార్‌సీపీ యువజన విభాగం నాయకుడు ఈశ్వర్ కౌశిక్


సమావేశంలో మాట్లాడుతున్న ఈశ్వర్ కౌశిక్

విజయనగరం: సామాజిక, సేవా కార్యక్రమాల్లో యువత భాగస్వామ్యం కావాలని వైఎస్సార్‌సీపీ యువజన విభాగం నాయకుడు ఈశ్వర్ కౌశిక్ అన్నారు. రాజకీయాల్లో విద్యార్థి, యువత కీలకపాత్ర పోషించాల్సిన అవసరం ఉందన్నారు. నగరంలోని 15, 17, 27, 28, 30 డివిజన్ల పరిధిలో గల విద్యార్థి, యువజన విభాగాల ప్రతినిధులతో ఆయన ఆదివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సేవే లక్ష్యంగా స్థానిక శాసనసభ్యుడు కోలగట్ల వీరభద్రస్వామి రాజకీయాల్లోకి వచ్చారని గుర్తు చేశారు. అందుకనుగుణంగానే ఈ నాలుగున్నరేళ్ల కాలంలో నియోజకవర్గాన్ని ఆయన ఎంతో అభివృద్ధి చేశారని తెలిపారు. మరోసారి ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆయా డివిజన్ల జోనల్ ఇన్‌చార్జ్‌లు, కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, విద్యార్థి, యువజన విభాగం ప్రతినిధులు పాల్గొన్నారు.

రక్తదానం సామాజిక బాధ్యత


రక్తదానం చేస్తున్న దాతలు

విజయనగరం ఫోర్ట్: రక్తదానం సామాజిక బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని అబ్దుల్ కలాం సేవా సమితి అధ్యక్షుడు బి.పైడినాయుడు పిలుపునిచ్చారు. కలాం జయంతి సందర్భంగా ఆదివారం స్థానిక ప్రభుత్వ రక్తనిధి కేంద్రంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ రక్తదానానికి ముందుకు రావాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శైలజ, గాంధీ బ్లడ్ డోనర్స్ క్లబ్ అధ్యక్షుడు అబ్దుల్ రవూఫ్, బి. అప్పలరాజు, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

డెంకాడ: దసరా సెలవుల్లో విద్యార్థులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్థానిక లైబ్రేరియన్ వై.మహేష్ అన్నారు. ఆదివారం స్థానిక గ్రంథాలయంలో వియ్ లవ్ రీడింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు వివిధ రకాల కథల పుస్తకాలను చదివారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు.

రాకోడులో దంత వైద్య శిబిరం

విజయనగరం రూరల్: మండలంలోని రాకోడులో ఇండియన్ దంత వైద్యశాల ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత దంత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని సర్పంచ్ పాటిపిరెడ్డి వెంకటరమణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతిఒక్కరూ దంతాల శుభ్రతపై జాగ్రత్తలు తీసుకుంటే దంతాలు ఆరోగ్యంగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.


సిరిమాను చెట్టుకు నాటు వేస్తున్న మాజీ ఎంపీ బొత్స ఝాన్సీలక్ష్మి


అమ్మవారి చెట్టును కొడుతున్న వైసీపీ యువజన నాయకుడు అవనాపు విజయ్


అమ్మవారి చెట్టును కొడుతున్న నెల్లిమర్ల నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ పరిశీలకుడు అందవరపు సూరిబాబు


అమ్మవారిని దర్శించుకున్న డీసీఎంఎస్ చైర్మన్ అవనాపు భావన కుటుంబ సభ్యులు

మార్మోగిన పైడితల్లి నామస్మరణ..

పైడితల్లి సిరిమానోత్సవానికి మొదటి అడుగు పడింది. ఉత్సవంలో వినియోగించనున్న సిరిమాను చెట్టును నెల్లిమర్ల మండలం జరజాపుపేటలో గుర్తించిన సంగతి తెలిసిందే. అయితే ఈ చెట్టును ఆదివారం కొట్టి మేళతాళాలు, సాము గరిడీలు, భక్తుల జయజయ ధ్వానాల నడుమ హుకుంపేటలోని పూజారి ఇంటికి తరలించారు. అంతకుముందు ప్రత్యేక పూజలు చేశారు. సిరిమాను చెట్టును తరలిస్తుండగా.. ఆయా ప్రాంతాల ప్రజలు ముగ్రాటలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, విజయనగరం


పూజలందుకుంటున్న సిరిమాను చెట్టు


చెట్టును కొడుతున్న కార్మికులు


భక్తుల హడావిడి


చెట్టుకు నమస్కరిస్తున్న భక్తులు


జనాలను అదుపు చేస్తున్న సిబ్బంది


సిరిమాను చెట్టును కొడుతున్న ఆలయ ఈఓ సుధారాణి

శరన్నవరాత్రి మహోత్సవాలు ప్రారంభం


విజయనగరం టౌన్: గాజులరేగ సాలివీధిలో గారెలు, బంతిపూల అలంకరణలో బాల త్రిపుర సుందరీదేవిగా దుర్గాదేవి


విజయనగరం: మహాగణపతి కామాక్షి సమేత ఏకాంబరేశ్వర స్వామి వారి దేవాలయంలో సామూహిక కుంకుమార్చన

విజయనగరం టౌన్: శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా వాడవాడలా దుర్గాదేవి విగ్రహాలను ఆదివారం ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేవారు. గాజులరేగ సాలివీధిలో ప్రదీప్‌శర్మ నేతృత్వంలో ఏర్పాటు చేసిన మంటపంలో మొదటి రోజు అమ్మవారు బాలత్రిపురసుందరీదేవిగా దర్శనమిచ్చారు. అమ్మవారిని గారెలు, బంతిపూలు, నిమ్మకాయలతో అలంకరించారు. సాయంత్రం అమ్మవారికి సహస్ర కుంకుమార్చనలు నిర్వహించారు. అదేవిధంగా కొత్త దుప్పాడలో ఏర్పాటుచేసిన మంటపంలో కార్పొరేటర్ తొగరోతు సంధ్యారాణి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

ఘనంగా..

విజయనగరం: విజయనగరం జిల్లా కేంద్రంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. నగరంలోని బొండాడవీధిలో కొలువైన మహాగణపతి కామాక్షి సమేత ఏకాంబరేశ్వర స్వామి వారి దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. 108 మంది సువాసినిలచే శ్రీ చక్ర కుంకుమార్చనలు నిర్వహించారు. ఈనెల 24వ తేదీ నిర్వహించనున్న ఉత్సవంలో భాగంగా ఈ నెల 20న మహిళ మండలి సభ్యులచే అమ్మవారికి 'సారె' సమర్పి


విజయనగరం టౌన్: ప్రత్యేక అలంకరణలో వాసవీ కన్యకపరమేశ్వరి


నెల్లిమర్ల రూరల్: విశేష అలంకరణలో కామాక్షి అమ్మవారు

స్తామని పాలకమండలి అధ్యక్షుడు అప్పలబత్తుల సోమరాజు, ఆలయ ప్రధాన అర్చకులు లక్కోజు ఓంకార ఆచార్య సిద్ధాంతి తెలిపారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు నాగమల్లి లోకనాథ గణపతిరావు, గంగాధరాచారి, కాకినాడ వెంకటరమణ, శశిభూషణరావు, వరహాచారి, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా..

పూసపాటిరేగ : మండలంలోని పలు గ్రామాలలో దుర్గాదేవి నవరాత్రులు ఘనంగా ప్రారంభమయ్యాయి. పూసపాటిరేగ జాతీయరహదారి, మండల పరిషత్ కార్యాలయం, పేరాపురం, మైలాన్ పరిశ్రమతో పాటు పలు గ్రామాలలో దుర్గాదేవి విగ్రహాలను ఏర్పాటు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.

స్వర్ణకవచాలంకృత దేవీగా దుర్గమ్మ

విజయనగరం టౌన్: స్వర్ణకవచాలంకృత దేవీగా దుర్గాదేవీ ఆదివారం భక్తులకు దర్శనమిచ్చారు. స్థానిక రైల్వేస్టేషన్ వద్దనున్న పైడితల్లి అమ్మవారు ఆలయంలో కొలువైన దుర్గమ్మకు ఆలయ వేదపండితులు వెలువలపల్లి నరసింహమూర్తి విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని స్వర్ణకవచాలంకృత దుర్గామాతగా అలంకరించారు.

ప్రత్యేక అలంకరణలో కన్యకపరమేశ్వరి

దసరా శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా వాసవీ కన్యకపరమేశ్వరి అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. వేదపండితులు శాస్త్రోక్తంగా అమ్మవారికి పూజాధికాలు నిర్వహించారు. కలశాలు ఏర్పాటు చేసి కుంకుమార్చనలు చేశారు. ఆలయ ఆవరణలో మహిళలు లలితా పారాయణం చేశారు.


నెల్లిమర్ల రూరల్: అమ్మవారి సన్నిధిలో భక్తులు

కామాక్షి అమ్మవారి సన్నిధిలో..

నెల్లిమర్ల రూరల్: సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం రామతీర్థం సీతారామస్వామి దేవస్థాన క్షేత్ర పాలకులైన ఉమా సదాశివాలయంలో కామాక్షి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి శరన్నవరాత్రుల్లో భాగంగా తొలి రోజు వివిధ రకాల పుష్పాలు, చందనంతో అలంకరించారు. ఎంపీ బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు, యువ నాయకుడు బడ్డుకొండ ప్రదీప్‌తో పాటు మరో 30 మంది అమ్మవారి దీక్షలు తీసుకున్నారు.


పూసపాటిరేగ: మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి

ప్రపంచం గర్వించదగ్గ దార్శనికుడు

అబ్దుల్ కలాం

- డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి
- కస్పా ఉన్నత పాఠశాలలో అబ్దుల్ కలాం విగ్రహావిష్కరణ

విజయనగరం: మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ప్రపంచం గర్వించదగ్గ దార్శనికుడని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి అన్నారు. కలాం జయంతిని పురస్కరించుకుని ఆదివారం స్థానిక కార్పొరేషన్ కస్పా హైస్కూల్‌లో 1987 సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థుల నేతృత్వంలో ఏర్పాటు చేసిన కలాం విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోలగట్ల మాట్లాడుతూ.. శాస్త్ర, సాంకేతిక రంగ పురోభివృద్ధికి అబ్దుల్ కలాం చేసిన సేవలు శ్లాఘనీయమన్నారు. శాస్త్రవేత్తగా ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి ప్రపంచంలోనే వినూత్న ప్రయోగాలకు ఆద్యుడిగా నిలిచారని చెప్పారు. అలాగే భారత రాష్ట్రపతిగా ఆయన అందించిన సేవలు మరువరానివన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకరరావు, స్థానిక కార్పొరేటర్ సయ్యద్ గౌస్, వైఎస్సార్‌సీపీ నాయకులు పిలకా శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

కలాం ఆశయ సాధనకు కృషి చేయాలి..

విజయనగరం టౌన్: మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం ఆశయ సాధనకు యువత కృషి చేయాలని పీటీసీ ప్రిన్సిపాల్ టి.ఆనందబాబు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక మాతృభూమి సేవా సంఘ కార్యాలయంలో ఎన్‌వీఎన్ బ్లడ్‌బ్యాంక్ సహకారంతో అగ్నిపథ్ విజేతలను అభినందించారు. ముందుగా కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పీటీసీ ప్రిన్సిపాల్ ఆనంద్‌బాబు మాట్లాడుతూ, కలాం తన చివరి క్షణం వరకు విద్యార్థులకు ఉన్నత విలువలను తెలియజేసిన మహనీయుడని కొనియాడారు. జిల్లా పౌరవేదిక అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ మాట్లాడుతూ, దేశం అభివృద్ధి చెందాలంటే ప్రతి ఒక్క విద్యార్థీ వివేకానంద, అంబేడ్కర్, కలాం వంటి పెద్దలు చెప్పిన విషయాలను విస్మరించరాదన్నారు. అనంతరం ఇటీవల డీఎస్పీగా ఎంపికైన కెల్ల ఉదయపావనిని, అగ్నిపథ్‌కు 19 మంది ఎంపికవ్వడానికి శిక్షణ ఇచ్చిన అనిల్‌ను ప్రత్యేకంగా సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ శాఖ అధికారి మజ్జి కృష్ణారావు, జాగరపు ఈశ్వరప్రసాద్, తాడేపల్లి నాగేశ్వరరావు, పాండ్రంకి సంతోష్, పైడి నాయుడు, సుధీర్, అధిక సంఖ్యలో యువత పాల్గొన్నారు.


విజయనగరం: కలాం విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల, నగర మేయర్


విజయనగరం టౌన్: కలాం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీజేపీ రాష్ట్రకార్యవర్గ సభ్యులు సుబ్బారావు, తదితరులు



విజయనగరం టౌన్: మాట్లాడుతున్న పీటీసీ ప్రిన్సిపాల్ ఆనందబాబు

కలాం మహనీయుడు..

విజయనగరం టౌన్: దేశం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు అబ్దుల్ కలాం అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, స్వచ్ఛభారత్ కో కన్వీనర్ కుసుమంచి సుబ్బారావు అన్నారు. బీజేపీ నార్త్ జోన్ మండల కార్యాలయంలో కలాం జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కలాం కలలను సాకారం చేసే దిశగా బీజేపీ ప్రభుత్వం దేశ సంపద, దేశ ఖ్యాతి, ఔన్నత్యాన్ని, రక్షణ రంగాన్ని బలోపేతం చేసే విధంగా పరిపాలన సాగిస్తోందన్నారు. కార్యక్రమంలో సోము, మహేష్, కుప్పిలి మోహన్ ఆచారి, నాగేశ్వరరావు, శ్రీనివాస్, బవిరెడ్డి మహేష్, ప్రసన్నకుమార్, అబ్దుల్ హలీం, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

- విజయనగరం ఎమ్మెల్యే కోలగట్ల వీరభద్రస్వామి

విజయనగరం: నగరంలోని ఒకటో డివిజన్ పరిధిలో గల పూల్‌బాగ్ అయ్యప్పనగర్‌లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని స్థానిక ఎమ్మెల్యే, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి హామీ ఇచ్చారు. డివిజన్ పరిధిలో గల అయ్యప్పనగర్‌లో ఆదివారం ఆయన పర్యటించి, ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. తాగునీటికి ఇబ్బంది పడుతున్నామని స్థానికులు ఆయన దృష్టికి తీసుకురాగా.. తక్షణమే స్పందించిన కోలగట్ల కార్పొరేషన్ ఇంజినీరింగ్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వాటర్ ట్యాంక్ నిర్మాణానికి స్థల పరిశీలన చేయాలని సూచించారు. డిసెంబర్ నాటికి ట్యాంక్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా వీధిదీపాల సమస్యను రానున్న రెండు రోజుల్లో పరిష్కరిస్తామన్నారు. 1వ డివిజన్ పరిధిలో ఇప్పటివరకు రూ.4 కోట్లతో వివిధ రకాల అభివృద్ధి పనులు చేపట్టామని కోలగట్ల గుర్తు చేశారు. కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ ముచ్చు లయాయాదవ్, కార్పొరేషన్ ఫ్లోర్‌లీడర్ ఎస్‌వీవీ రాజేష్, వైఎస్సార్‌సీపీ జోనల్ ఇన్‌చార్జ్‌లు ముచ్చు శ్రీనివాసరావు, ముద్దాడ మధు, కాలనీ పెద్దలు పాల్గొన్నారు.


అయ్యప్పనగర్ వాసుల సమస్యలపై చర్చిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

బీజేపీ ప్యాకేజీలతో మభ్యపెడుతోంది..

విజయనగరం పూల్‌బాగ్: బీజేపీ నాయకులు ఏ రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగితే ఆ రాష్ట్రానికి సంబంధించి ప్యాకేజీలు ఇచ్చి ప్రజలను మభ్యపెడుతున్నారన్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు గుజ్జల ఈశ్వరయ్య ఆరోపించారు. ఆదివారం స్థానిక అమర్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నేతలను తమ చెప్పు చేతల్లో పెట్టుకుందన్నారు. తమకు నచ్చినట్లు వ్యవహరించకపోతే వేధింపులకు దిగుతున్నారని, ఇది సరైనది కాదని హితవు పలికారు. కార్యక్రమంలో పి. కామేశ్వరరావు, ఒమ్మి రమణ, అలమండ ఆనందరావు, కె. మన్మధరావు, టి. జీవన్ పాల్గొన్నారు.